RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 59 | శనివారం 27 జూన్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## మంత్రివర్గ

# పునర్వ్యవస్థీకరణపై కొనసాగుతున్న ఉత్కంఠ

కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై ఉత్కంఠ కొనసాగుతోంది. జూన్ 28 లేదా జూన్ 29వ తేదీన కేంద్ర మంత్రి వర్గ పునర్వ్యవస్థీకరణ జరిగే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. గురువారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ద్రౌపది ముర్ముతో మంత్రివర్గ విస్తరణకు అనుకూలమైన తేదీలపై ఆయన చర్చించినట్లు తెలుస్తుంది. కొత్త మంత్రివర్గంలోకి ఆర్బీఐ మాజీ గవర్నర్, ప్రధాని ముఖ్య కార్యదర్శి శక్తి కాంత దాస్‌కు మంత్రివర్గంలో స్థానం దక్కే అవకాశం ఉందని సమాచారం.అలాగే ప్రస్తుత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శాఖ మారుస్తారనే ప్రచారం సాగుతోంది.

2

# నల్లగొండ జిల్లా కోమటిరెడ్డి ఖిల్లా...

## 28వ తేదీన జరిగే సిఎం బహిరంగ సభను జయప్రదం చేయగలరు...










## ఆపరేషన్ సిందూర్‌లో

# అమరులైంది వీరే.. కేంద్రం అధికారిక ప్రకటన..

ఆపరేషన్ సిందూర్ సమయంలో దేశ రక్షణ కోసం అత్యున్నత త్యాగం చేసిన ఆరుగురు సైనికుల పేర్లను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా వెల్లడించింది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా గతేడాది పాకిస్థాన్‌పై చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో మనదేశం కొందరు వీర జవాన్లను కోల్పోయింది

## సనాతన ధర్మ నమ్మకంతో ఆడుకుంటే

# ఎవరినీ వదిలిపెట్టం

2



దేవరియా (ఉత్తర్ ప్రదేశ్), జూన్ 26: అయోధ్య రామమందిర విరాళాల అపహరణ కుంభకోణంపై ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఘాటుగా స్పందించారు. 'సనాతన ధర్మం, కోట్ల మంది ప్రజల నమ్మకానికి అయోధ్య ఒక పవిత్రమైన చిహ్నం. అటువంటి పవిత్రమైన నమ్మకంతో ఆడుకోవాలని చూసే లేదా దానికి విఘాతం కలిగించే ఎంతటి వారినైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదు' అని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.

2



# తెలంగాణలో 13 మంది ఐఏఎస్ అధికారుల బదిలీలు

తెలంగాణ రాష్ట్ర పాలనా విభాగంలో ప్రభుత్వం పెద్ద ఎత్తున మార్పులు చేర్పులు చేపట్టింది. పరిపాలనను మరింత వేగవంతం చేసే దిశగా కీలక నిర్ణయం తీసుకుంటూ ఒకేసారి 13 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## రామ జన్మభూమి ట్రస్ట్ అవినీతి వ్యవహారంలో

# వాస్తవాలు చెప్పాల్సిందే: ఎంపీ చామల



2

అయోధ్య రామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ విరాళాల అవకతవకలపై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించారు. అయోధ్య రామ జన్మభూమి తీర్థ ట్రస్ట్‌కు సంబంధించి ఎలాంటి అవినీతి జరగలేదని కార్యదర్శి చంపత్ రాయ్ చెప్పారని.. కానీ యూపీ సిట్ పోలీసులు చంపత్ రాయ్ మనుషులను అరెస్టు చేశారన్నారు. దేశ వ్యాప్తంగా ప్రజల సెంటిమెంట్‌ను అడ్డం పెట్టుకుని విరాళాలు వసూలు చేశారని అన్నారు. చంపత్ రాయ్‌ను ట్రస్ట్ కార్యదర్శి పదవి నుంచి తప్పించి చేతులు దులుపుకున్నారని విమర్శించారు.

2



## అయోధ్య నిధుల

# దుర్వినియోగం.. ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ రాజీనామా..

# తెలంగాణ కొత్త సీఎస్‌గా సంజయ్ జాజు నియామకం

హైదరాబాద్,

తెలంగాణ కొత్త సీఎస్‌గా సంజయ్ జాజును నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెలాఖరుతో ప్రస్తుత సీఎస్ రామకృష్ణారావు పదవీకాలం ముగియనుంది. ఆ వెంటనే సంజయ్ జాజు బాధ్యతలు చేపట్టనున్నారు. కాగా, రాష్ట్ర పరిపాలనపై ఆయనకు సుదీర్ఘ అనుభవం ఉంది. 1992 బ్యాచ్‌కు చెందిన సంజయ్ జాజు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ, కమ్యూనికేషన్ శాఖ కార్యదర్శిగా పనిచేశారు.రాష్ట్ర విభజన తర్వాత ఆయనను తెలంగాణ కేడర్‌కు కేటాయించారు. అయితే, 2014 అక్టోబర్ నెలలో డిప్యూటేషన్ పైన కేంద్ర సర్వీసుకు వెళ్లిన సంజయ్ జాజు.. 2018, మార్చి వరకు ఎన్‌హెచ్‌ఐడీసీఎల్ డైరెక్టర్‌గా, ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వ అదనపు కార్యదర్శిగా పని చేశారు. 2024 నుంచి కేంద్ర సమాచార, ప్రసార శాఖ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం.. కేంద్ర సర్వీసుల్లో ఉన్న సంజయ్ జాజును తిరిగి మాతృ రాష్ట్ర కేడర్‌కు (తెలంగాణకు) పంపుతూ కీలక నిర్ణయం తీసుకుంది.





2

# కాంగ్రెస్ రుణమాఫీ పేరుతో రైతులకు మోసం: కేటీఆర్

## విద్యాశాఖ మంత్రిగా రేవంత్

# ఫెయిల్: జీవన్ రెడ్డి



2

నిరుద్యోగులను సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆగం చేస్తోందని బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి ఆరోపించారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల విడుదల చేయడం లేదని, బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల భవిష్యత్తుతో రేవంత్ చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు.

# లక్ష్మాపురం రిజర్వాయర్ పనులు తక్షణమే పూర్తి చేయాలి: సీపీఐ(ఎం)

నాంపల్లి మండలంలోని లక్ష్మాపురం రిజర్వాయర్ పనులను వేగవంతం చేసి, అవసరమైన నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని సీపీఐ(ఎం) నల్గొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు.సీపీఐ(ఎం) నాంపల్లి మండల కమిటీ సమావేశం శుక్రవారం నాంపల్లిలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పాలడుగు నాగార్జున మాట్లాడుతూ లక్ష్మాపురం రిజర్వాయర్ పూర్తయితే ఈ ప్రాంత రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీటి సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు అధ్వానంగా మారాయని, బంగారు గడ్డ నుంచి కొత్తబాయి వరకు డబుల్ రోడ్డు మంజూరై సంవత్సరాలు గడుస్తున్నా పనులు ప్రారంభం కాకపోవడంతో ప్రజలు, ప్రయాణికులు తీవ్ర



ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రోడ్డు పనులను తక్షణమే చేపట్టాలని, లేనిపక్షంలో ప్రజా ఉద్యమం చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ సమస్యల పరిష్కారానికి మునుగోడు ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని పనులు పూర్తి చేయించాలని కోరారు. వర్షాకాలం నేపథ్యంలో గ్రామీణ రోడ్లు చిత్తడిగా మారి, పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని అన్నారు.రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న యూరియా యాప్ విధానాన్ని రద్దు చేయాలని, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలని డిమాండ్ చేశారు. కల్తీ ఎరువులను అరికట్టేందుకు అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు టాయిలెట్లు, పుస్తకాలు, డ్రెస్సులు, మధ్యాహ్న భోజనం, ఉపాధ్యాయుల కొరత, తరగతి గదుల సమస్యలపై సీపీఐ(ఎం) మండల వ్యాప్తంగా సర్వే నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, నాంపల్లి రమణ, కొమ్ము ముఖేష్, పల్లెటి వెంకటయ్య, కొమ్ము లక్ష్మయ్య, రాజు, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ సమరభేరి వాల్ పోస్టర్ ఘన ఆవిష్కరణ తెలంగాణ రాజ్యాధికార పార్టీ

మహబూబాబాద్ జిల్లా యూత్ అధ్యక్షుడు నిమ్మనగంటి అనిల్ బాబు ఆధ్వర్యంలో సిరోల్ మండలం ఉప్పరగూడెం గ్రామంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ నిర్వహించనున్న సమరభేరి సభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించడం జరిగింది.

ఈ సందర్భంగా నిమ్మనగంటి అనిల్ బాబు మాట్లాడుతూ, “బోధించు –సమీకరించు– పోరాడు–



రాజ్యాధికారం పోందు “బీసీల ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, రాజకీయాధికారం, సమాన హక్కుల సాధనే తెలంగాణ రాజ్యాధికార పార్టీ లక్ష్యమని అన్నారు. జూలై 5న భువనగిరిలో జరిగే సమరభేరి సభను చారిత్రాత్మక విజయంగా నిలబెట్టేందుకు యువత, విద్యార్థులు, మహిళలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎల్. పిచ్చయ్య, పెద్దమామ వీరయ్య, ఎల్. నిర్మల, ఎల్. చిన్న ముత్తయ్య, ఎల్.లచ్చుమ్మ, పెద్దమామ విజయ, ఎం. రాజమ్మ, పి. రాంబాబు, పి. బిక్షపతి, మాజీ టీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు యల్. వెంకన్న తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జై బీసీ -- జై తెలంగాణ రాజ్యాధికార పార్టీ! జై తీన్మార్ మల్లన్న.

## గంజాయి డ్రగ్స్ అనేది వ్యక్తిని మాత్రమే కాదు... కుటుంబాన్ని, సమాజాన్ని, దేశ భవిష్యత్తును కూడా నాశనం చేసే ప్రమాదకరమైన వ్యసనం...

నేటి యువతే రేపటి భారతదేశానికి బలమైన పునాది. అలాంటి యువశక్తిని డ్రగ్స్ బారిన పడకుండా కాపాడటం మనందరి సామాజిక బాధ్యత...

ప్రతి ఇంటిలో అవగాహన...

ప్రతి యువకుడిలో చైతన్యం...

ప్రతి పౌరుడిలో బాధ్యత పెంపొందితేనే గంజాయి డ్రగ్స్ అనే మహమ్మారిని పూర్తిగా నిర్మూలించగలం

మీ... గుర్రం కోటేష్

టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

నకిరేకల్ నియోజకవర్గం






# గిరిజనుల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు చారిత్రాత్మకం -- ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు..!

“ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్ర -- ఎస్టీ రిజర్వేషన్ స్వర్ణోత్సవ వేడుకల్లో” భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా, బిజినేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, గిరిజనులకు రాజ్యాంగబద్ధమైన హక్కులు, విద్యా మరియు ఉద్యోగ







అవకాశాలను కల్పించే దిశగా ఎస్టీ రిజర్వేషన్లు అమలు చేసి చరిత్ర సృష్టించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. దూరదృష్టి కలిగిన నాయకత్వంతో మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ తీసుకున్న నిర్ణయాల ఫలితంగానే గిరిజన సమాజానికి అభివృద్ధి ద్వారాలు తెరుచుకున్నాయని పేర్కొన్నారు. గిరిజనులకు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా బలోపేతం చేయడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందంజలో నిలిచిందని, అందుకే రిజర్వేషన్ల స్వర్ణోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గిరిజన సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ విద్య, ఉపాధి, గృహ నిర్మాణం, మౌలిక వసతులు మరియు సంక్షేమ పథకాల అమలులో ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గిరిజనుల అభివృద్ధి, ఆత్మగౌరవం మరియు హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తూనే ఉంటుందని, ప్రతి గిరిజన కుటుంబం అభివృద్ధి చెందే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.




# హబ్సిగూడలో జోరుగా కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ

ఎస్ఐఆర్‌లో పాల్గొన్న జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి గారు అన్ని బూత్ లలో ఇంటింటికీ తిరిగి ఓటర్లకు ఎస్ఐఆర్ ఫారాలను అందజేస్తున్న బీఎల్వోలు.

హబ్సీగూడ డివిజన్‌లోని అన్ని బూత్‌లలో రెండో రోజు ఎస్ఐఆర్ ప్రక్రియ జోరుగా కొనసాగుతోంది. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి గారి సూచనల మేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి గారు హబ్సీగూడలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. వివిధ బూత్‌లలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రాసెస్‌పై అధికారులను అడిగి







వివరాలు తెలుసుకున్నారు. అర్హత గల ఏ ఒక్కరి ఓటు కూడా తొలగించకుండా ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను కోరారు. 239 బూత్ లో హబ్సీగూడ డివిజన్ ప్రెసిడెంట్ గన్నారం విజయ్ కుమార్ పాల్గొన్నారు. వివిధ బూత్ లలో స్వయంగా కాంగ్రెస్ పార్టీ బూత్ ఏజెంట్లు ఇంటింటికీ తిరిగి ఎస్ఐఆర్ ఫారాలను అందజేశారు. 249లో మురళీ కృష్ణ ముదిరాజ్, 246లో వాసు నాయక్, 245లో మాలు నాయక్, 237లో సాయి కుమార్, 244లో సుమన్ నాయక్, 243లో రంజిత్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు గుండు రాజన్న, శివ తదితరులు పాల్గొన్నారుఉప్పల్ ఏఎంసీ స్వప్న గారు హబ్సీగూడ డివిజన్ లో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రాసెస్ ను స్వయంగా పరిశీలించారు. బీఎల్వో ఇన్‌ఛార్జ్ రామిరెడ్డి గారు, హబ్సిగూడ వార్డ్ ఇన్‌ఛార్జ్ కిరణ్ కుమార్ రెడ్డి గారు, బీఎల్వో ఆఫీసర్లు రేవతి,లక్ష్మి, రాము యాదవ్, మురళీధర్, శివ, లీలావతి, నాగమణి గార్లు ఇంటింటికీ తిరిగి ఓటర్లకు ఎస్ఐఆర్ ఫారాలను అందజేశారు.

# నల్గొండలో నాలుగు హత్యల కేసు వెలికితీత --నలుగురు నిందితుల అరెస్ట్, రిమాండ్

**నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్**

**నల్లగొండ, జూన్ 26 ( అన్వేషనేత్రం న్యూస్ ):**

నల్గొండ పట్టణంలోని తెలంగాణ కాలనీ, సాగర్ రోడ్డులో ఒకే కుటుంబానికి చెందిన నలుగురి హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు.

మృతురాలి అక్క కుమార్తె, ఆమె భర్తతో పాటు మరో ఇద్దరు వ్యక్తులు వ్యక్తిగత కక్షలు, ఆర్థిక లావాదేవీలు, బంగారం దోపిడీ లక్ష్యంగా ఈ హత్యలకు పాల్పడ్డారని దర్యాప్తులో తేలిందని పోలీసులు వెల్లడించారు.

ఘటన వివరాలు

ఈ నెల 22న సాయంత్రం ఇంట్లో నుంచి దుర్వాసన వస్తుండటంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న క్లూస్ టీమ్, ఫోరెన్సిక్ నిపుణులు ఆధారాలు సేకరించారు. అనంతరం డీఎస్పీ కె. శివరాం రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు.

సీసీటీవీ ఫుటేజ్, సాంకేతిక ఆధారాలు, స్థానికుల విచారణతో నిందితులను గుర్తించిన పోలీసులు నార్కట్‌పల్లి ఫ్లైఓవర్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నలుగురూ నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు.

నిందితుల వివరాలు


సయ్యద్ అస్లాం (28) -- టాక్సీ డ్రైవర్, హైదరాబాద్

తబస్సుం (28) -- గృహిణి, హైదరాబాద్

మహమ్మద్ సోహైల్ (26) -- ఆటో డ్రైవర్/మెకానిక్, హైదరాబాద్

హేమంత్ కుమార్ (28) -- జ్యువెలరీ షాప్ వ్యాపారి, హైదరాబాద్

దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన విషయాలు




అస్లాం గతంలో చేసిన అప్పులు, ఆర్థిక ఇబ్బందులతో పాటు కుటుంబ సభ్యుల మధ్య ఉన్న పాత కక్షలు ఈ నేరానికి దారితీశాయని పోలీసులు తెలిపారు. బాధితురాలిపై ఉన్న బంగారం, నగదు సమాచారం ఆధారంగా దోపిడీ పథకం రూపొందించినట్లు వెల్లడైంది.

ముందుగా దొంగతనానికి ప్రయత్నించినా విఫలమైన తర్వాత హత్యకు ప్రణాళిక రచించినట్లు తేలింది. అనంతరం ఇంట్లోకి చొరబడి నలుగురిపై దాడి చేసి హత్య చేసినట్లు విచారణలో ఒప్పుకున్నారని పోలీసులు పేర్కొన్నారు.

హత్య అనంతరం బంగారు ఆభరణాలు, నగదు, పత్రాలను తీసుకుని పారిపోయినట్లు, తరువాత వాటిని తాకట్టు పెట్టి డబ్బు పొందినట్లు గుర్తించారు.

స్వాధీనం చేసుకున్న సొత్తు

రూ.3 లక్షల నగదు, సుమారు 5 తులాల బంగారం (కరిగించిన రూపంలో), మహీంద్రా మరాజో కారు, మూడు సెల్ ఫోన్లు, హత్యకు ఉపయోగించిన కత్తి, రక్తపు మరకలున్న బట్టలు, భూమి మరియు బ్యాంక్ పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

పోలీసుల ప్రశంసలు


కేవలం మూడు రోజుల్లో కేసును ఛేదించిన ప్రత్యేక బృందాల పనితీరును ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రశంసించారు. సంబంధిత అధికారులకు రివార్డులు ప్రకటించినట్లు తెలిపారు.

ఈ కేసులో నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# ప్రవేశ పరీక్షా.. ప్రయాస పరీక్షా?




నీట్ పరీక్షలో ఒత్తిడి పరీక్షా హాల్లోకి వెళ్లిన తర్వాత మొదలవదు; దానికి చాలా ముందే, రిజిస్ట్రేషన్ ప్రక్రియ నుంచే మొదలవుతుంది. 'మూడు సులభమైన దశల్లో పూర్తి చేసుకోవ చ్చు' అని చెప్పే నమోదు ప్రక్రియలోకి అడు గుపెడితే, ప్రతి దశలో ఎన్నో ఉపదశలు, అర్థం కాని సూచనలు, క్లిష్టమైన ఫారాలు ఎదురవుతా యి. ఒక్క చిన్న పొరపాటు జరిగినా పరీక్ష రాసే అవకాశమే పోతుందేమోననే భయం విద్యార్థులను వెంటాడుతుంది. ఆధార్ వంటి వివరాలు ఇప్పటికే ప్రభుత్వ డేటాబేస్‌లలో ఉన్నప్పటికీ, అదే సమాచారాన్ని మళ్లీ మళ్లీ నమోదు చేయాల్సి రావడం, అవసరం లేని వ్యక్తిగత వివరాలను నింపాల్సి రావడం విద్యార్థుల్లో ఆగ్రహం రేకెత్తిస్తోంది. చెబుతోన్న నీట్ నిజంగా ప్రతిభావంతులను ఎంపిక చేయడానికేనా? లేక వీలైనంత ఎక్కువ మంది విద్యార్థులను మొదటి దశలోనే బయటకు నెట్టేయడానికా? ఈ ప్రశ్న ఇప్పుడు లక్షలాది మంది విద్యార్థులు, తల్లిదండ్రుల మనసుల్లో మళ్లీ మళ్లీ మెదులుతోంది. ఒక వైపు పరీక్ష పేరు 'ప్రవేశ పరీక్ష' అయినా, మరోవైపు దాని నిర్వహణ, ప్రశ్నాపత్రాల తీరు, పరీక్షా కేంద్రాల్లోని పరిస్థితులు చూస్తే ఇది వైద్య విద్యకు అర్హులైన వారిని ఎంపిక చేసే వ్యవస్థ కంటే, విద్యార్థులను అలసటకు గురిచేసే వడపోత యంత్రంలా మారిపోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. దానికి చాలా ముందే, రిజిస్ట్రేషన్ ప్రక్రియ నుంచే మొదలవుతుంది. 'మూడు సులభమైన దశల్లో పూర్తి చేసుకోవచ్చు' అని చెప్పే నమోదు ప్రక్రియలోకి అడుగుపెడితే, ప్రతి దశలో ఎన్నో ఉపదశలు, అర్థం కాని సూచనలు, క్లిష్టమైన ఫారాలు ఎదురవుతాయి. ఒక్క చిన్న పొరపాటు జరిగినా పరీక్ష రాసే అవకాశమే పోతుందేమోననే భయం విద్యార్థులను వెంటాడుతుంది. ఆధార్ వంటి వివరాలు ఇప్పటికే ప్రభుత్వ డేటాబేస్‌లలో ఉన్నప్పటికీ, అదే సమాచారాన్ని మళ్లీ మళ్లీ నమోదు చేయాల్సి రావడం, అవసరం లేని వ్యక్తిగత వివరాలను నింపాల్సి రావడం విద్యార్థుల్లో ఆగ్రహం రేకెత్తిస్తోంది. ఇది విద్యార్థులకు సౌకర్యం కల్పించే ప్రక్రియలా కాకుండా, వీలైనంత కఠినతరం చేసి ఎక్కువ మందిని తిరస్కరించే విధానంలా ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ూశ్రీంశీ =ముఁ – 'చేవెళ్ల డిక్లరేషన్' గుర్తుందా? ూాఁజవతీఅంవఎవత్ రిజిస్ట్రేషన్ అనే మొదటి అడ్డంకిని దాటితే, తర్వాతి సమస్య పరీక్షా కేంద్రాల కేటాయింపు. విద్యార్థి ఇచ్చిన చిరునామా, జిల్లా, ప్రాంతం వంటి వివరాలను తీసుకున్నప్పటికీ, పరీక్షా కేంద్రాలు చాలా దూర ప్రాంతాల్లో కేటాయించడం తరచూ జరుగుతోందని అభ్యర్థులు చెబుతున్నారు. ఒకే రాష్ట్రంలో ఉన్నప్పటికీ కేంద్రం చేరుకోవడానికి గంటల ప్రయాణం చేయాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. ఇంత సమాచారం తీసుకున్న తర్వాత కూడా విద్యార్థికి దగ్గరలోని కేంద్రాన్ని కేటాయించలేకపోతే, ఈ వివరాలన్నీ ఎందుకు అడుగుతున్నారనే ప్రశ్న తలెత్తుతోంది. లేక పాఠ్యపుస్తకంలోని ప్రతి లైన్‌ను కంఠస్థం చేసుకున్న వారినే ఎంపిక చేయడానికా? అన్న సందేహం కలుగుతోందని విద్యార్థులు అంటున్నారు. ప్రశ్నలు.. విశ్లేషణా శక్తి, శాస్త్రీయ ఆలోచన, భావనలపై పట్టు వంటి అంశాలను పరీక్షించకుండా, పేర్లు, సూత్రాలు, చిన్నచిన్న వాస్తవాలను గుర్తుపెట్టుకునే సామర్థ్యాన్నే కొలుస్తున్నాయని విమర్శిస్తున్నారు. అందుకే కోచింగ్ సెంటర్లు 'అర్థం చేసుకోవడం' కంటే 'కంఠస్థం' చేయడంపైనే దృష్టి పెట్టి విజయాలు సాధిస్తున్నాయని చెబుతున్నారు. ఫలితంగా మంచి ర్యాంకులు సాధించినా, వైద్య విద్యలో మొదటి ఏడాది నుంచే ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు ఉదాహరణలుగా కనిపిస్తున్నారనే ఆవేదన వ్యక్తమవుతోంది. పరీక్ష రోజున విద్యార్థులు ఎదుర్కొనే పరిస్థితులు మరింత కఠినంగా ఉంటాయి. మధ్యాహ్నం 2 గంటలకు పరీక్ష మొదలైనా, కేంద్రం గేట్లు మధ్యాహ్నం 1 గంటకే మూసివేస్తారు. ట్రాఫిక్, దూర ప్రయాణం, భద్రతా తనిఖీలు ఇవన్నీ.. విద్యార్థులు ఉదయం చాలా తొందరగా బయలుదేరేలా చేస్తాయి. ఉదయం నుంచే ప్రయాణం, ఆ తర్వాత గంటల తరబడి క్యూల్లో నిలబడటం, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకు పరీక్ష రాయడం, అనంతరం బయటకు రావడానికి మళ్లీ సమయం పట్టడం ఇలా మొత్తం రోజు ఆహారం లేకుండా, విశ్రాంతి లేకుండా గడపాల్సి వస్తోందని అభ్యర్థులు చెబుతున్నారు. వైద్య విద్య చదవాలనుకునే విద్యార్థులకే ఆరోగ్యానికి విరుద్ధమైన పరిస్థితులు కల్పించడం ఎంత విరోధాభాసమో వారు ప్రశ్నిస్తున్నారు. పొడవైన క్యూలు, తాగునీటి సౌకర్యాల లేమి, దుర్వాసన వెదజల్లే మరుగుదొడ్లు, వ్యక్తిగత వస్తువులు భద్రపరచుకునే చోటు లేకపోవడం వంటి సమస్యలు విద్యార్థుల ఇబ్బందులను మరింత పెంచుతున్నాయి. బస్సుల్లో వచ్చే విద్యార్థులు తమ బ్యాగులు, డాక్యుమెంట్లు, డబ్బు ఎక్కడ ఉంచాలో తెలియక రోడ్డుపక్కనే వదిలేయాల్సి వస్తోందని విద్యార్థులు వాపోతున్నారు. చెవి రింగులు, ముక్కుపుడకలు తీసేయాల్సి రావడంతో విలువైన బంగారు ఆభరణాలు అక్కడక్కడా వదిలేసి ఏడుస్తున్న అమ్మాయిలను కూడా చూశామని కొంతమంది విద్యార్థులు చెబుతున్నారు. పరీక్షా గదులు ఎక్కడున్నాయో చూపించే సూచికలు లేకపోవడం, ఇన్విజిలేటర్లకు సరైన శిక్షణ లేకపోవడం, పరీక్ష జరుగుతుండగానే వారి మధ్య సంభాషణలు కొనసాగడం వంటి అంశాలు ఏకాగ్రతను దెబ్బతీస్తున్నాయని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. గత పదేళ్లలో పలు మార్లు నీట్ పేపర్ లీక్ అయ్యిందనే ఆరోపణలు రావడం, ప్రతి ఏడాది విద్యార్థుల్లో అనిశ్చితిని పెంచుతోంది.

## మార్కెట్లోకి న్యూ హార్నెట్ 125, షైన్ 100 డిఎక్స్

### ఆవిష్కరించిన రవాణా, యూత్ అండ్ స్పోర్ట్స్ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

అనంతపురం : అనంతపురం ఆర్ ఎఫ్ రోడ్ లోని శివ సాయి హెూండా షోరూంలో ఇటీవల హెూండా సంస్థ రూపొందించిన న్యూ హార్నెట్ 125, షైన్ 100 డిఎక్స్ సరికొత్త ద్విచక్ర మోడల్స్ ను రాష్ట్ర రవాణా, యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %ొ% యువతకు నచ్చే విధంగా హెూండా సంస్థ వాహనాలను రూపొందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా శివ సాయి హెూండా సంస్థ 21 సంవత్సరాలుగా సుదీర్ఘమైన సేవలు అందించి ప్రజల ఆదరణ పొందడం అభినందనీయమన్నారు. ఈ నేపథ్యంలో 21 వ వార్షికోత్సవం సందర్భంగా తీసిన లక్కీ డ్రా లో సత్య సాయి జిల్లా చెన్నే కొత్తపల్లికి చెందిన వంశీకృష్ణకు లక్కీ డ్రాలో లభించిన ఆపిల్ మొబైల్ ను మంత్రి చేతుల మీదుగా అందించారు. ఈ నేపథ్యంలో శివ సాయి హౌండా అధినేత మల్లికార్జున




మాట్లాడుతూ వాహనదారులకు శివ సాయి హెూండా రెండు దశాబ్దాలుగా సేవలందించి ఆదరణ పొందామని చెప్పారు. భవిష్యత్తులోనూ నాణ్యమైన నమ్మకమైన సేవలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ వీర్రాజు, సిటీ యూనియన్ బ్యాంకు మేనేజర్ రాజేష్ శివ సాయి హెూండా సేల్స్ మేనేజర్ శేషాద్రి, సర్వీస్ మేనేజర్ షఫీ, టాటా గోల్డ్ ఇన్చార్జ్ రావు, శివ సాయి హెూండా అకౌంటెంట్ రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖర్చులతో సతమతం

## అయోమయంలో 58 శాతం కుటుంబాలు

### వాల్డ్‌పానెల్ బై నుమెరేటర్ రిపోర్ట్

న్యూఢిల్లీ :

పెరిగిన ధరలు, ఖర్చులతో దేశంలోని సగంపైగా కుటుంబాలు సతమతం అవుతోన్నాయి. ఖర్చులను ఎలా అధిగమించాలో అర్థం కావడం లేదని 58 శాతం కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేశాయని వాల్డ్‌పానెల్ బై నుమెరేటర్ రిపోర్ట్‌లో తెలిపింది. వినియోగదారులు ట్రెండ్స్‌ను పరిశోధించే ఈ గ్లోబల్ రీసెర్చ్ సంస్థ 6,000పైగా కుటుంబాల అభిప్రాయాలతో.. ఖర్చా 3.0 అనే అధ్యయనం చేసింది. ఆ వివరాలు.. 2025 మార్చితో ముగిసిన త్రైమాసికంలో భారతీయుల కుటుంబాల సగటు వ్యయాలు 14 శాతం పెరిగి రూ.56,135కు చేరింది. ఇది ఆదాయం కంటే ఎక్కువని వెల్లడించింది. 2022లో సగటు త్రైమాసిక ఖర్చులు సుమారు రూ.42,000గా ఉన్నాయి.

గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబాలు, తక్కువ ఆదాయాలు గల వర్గాలు ఖర్చులలో ఏకంగా 18 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. అదే విధంగా నగరాల్లోని ఉన్నత ఆదాయ కుటుంబాల్లో కూడా త్రైమాసిక ఖర్చులలో 15 శాతం పెరుగుదల నమోదయ్యింది. భారతీయ కుటుంబాల్లో గత మూడేళ్లలో ఆర్థిక ఒత్తిడి విపరీతంగా పెరిగింది. వినియోగదారులు అవసరమైన ఖర్చులను, రుణ బాధ్యతలను సమతుల్యం చేయడానికి ఇబ్బంది పడుతున్నారు. "ఖర్చులు పెరుగుతున్న నగర, గ్రామీణ ప్రాంతాల్లో చాలా కుటుంబాలు అవసరమైన వస్తువులు, పొదుపు, రుణ చెల్లింపులకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. వినియోగదారులు తమ ఎంపికలలో మరింత జాగ్రత్తగా ఉంటున్నారు. బ్రాండ్‌లకు ఇది ఒక కీలక సమయం. వారు వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా సరసమైన, అవసరమైన, బాధ్యతాయుతమైన విలువను అందించే విధంగా తమ వ్యూహాలను రూపొందించాలి." అని వరల్డ్‌ప్యానల్ బై న్యూమరేటర్ సౌత్ ఆసియా మేనేజింగ్ డైరెక్టర్ కె రామకృష్ణన్ అన్నారు. దేశంలోని 58 శాతం కంటే ఎక్కువ గృహాలు ఖర్చులను నిర్వహించడంలో ఇబ్బంది పడుతున్నాయని తమ రిపోర్ట్‌లో తేలిందన్నారు. ఇది గత సంవత్సరం 38 శాతంతో పోల్చితే చాలా ఎక్కువన్నారు. కేవలం 17 శాతం కుటుంబాలు మాత్రమే సౌకర్యవంతంగా జీవిస్తున్నాయన్నారు. మిగిలినవారు ఏదో విధంగా ఖర్చులను నిర్వహిస్తున్నాయన్నారు. బడ్జెట్‌లు కుంచించుకుపోతుండటంతో భారతీయ వినియోగదారులు తమ ఖర్చులను ప్రాథమిక అవసరాలపై కేంద్రీకరిస్తున్నారన్నారు. సుమారు 80 శాతం మంది అవసరమైన కిరాణా సామాగ్రిని మాత్రమే కొంటున్నట్లు తెలిపారు. చాలా మంది చౌకైన బ్రాండ్‌లకు మారుతున్నారు. ఆకస్మిక కొనుగోళ్లను తగ్గిస్తున్నారన్నారు.



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

## పేపర్‌పై 18 శాతం జిఎస్‌టి అనుచితం

### కాగితం విలాస వస్తువు కాదు

### తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ ఆందోళన

బిజినెస్ బ్యూరో : కేంద్ర ప్రభుత్వం కాగితంపై 18 శాతం వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) వేసిందని.. ఇది అనుచితమని తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు అభిషేక్ విజయవార్జీ అన్నారు. పేపర్ విలాస వస్తువు కాదని.. ఇది అత్యవసర వస్తువని ప్రభుత్వం గుర్తించాలని సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు, ప్రచురణకర్తలు, ప్రింటర్లు, ప్యాకేజింగ్ పరిశ్రమ సహా సమాజంలో ఎంతో మంది ప్రతిరోజూ ఉపయోగించే ఒక అత్యవసర వస్తువు కాగితం అన్నారు. దీనిపై ఇటీవల జిఎస్‌టిని 18 శాతానికి పెంచడం వల్ల విద్య, సంబంధిత పరిశ్రమలపై అధిక భారం పడుతుందన్నారు. కాగితం కేజీ రూ.70, జిఎస్‌టి ఐదు శాతం కలిపితే రూ.73.50 అవుతుందన్నారు. అదే 18 శాతం జిఎస్‌టి అయితే రూ.82.60 అవుతుందన్నారు. కిలోపై అదనంగా 12 శాతం భారం పడనుందన్నారు. నూతన జిఎస్‌టితో నోటుబుక్స్, పాఠ్య పుస్తకాలు, పరీక్ష పత్రాలు, ప్యాకేజింగ్, రోజువారీ ఉత్పత్తులపై అనేక రెట్లు పెరుగుతుందని చెప్పారు. దేశంలో కాగితం పరిశ్రమ అడవులను నరకడం లేదన్నారు. సొంతంగా చెట్లను సాగు చేస్తుందన్నారు. కాగితంపై జిఎస్‌టిని 5 శాతానికి తగ్గించాలని డిమాండ్ చేశారు.



# చివరిదశ ఊపిరితిత్తుల వైఫల్యానికి అత్యాధునిక 'ఎక్మో' చికిత్స

### మిర్యాలగూడ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### డాక్టర్ తపస్వి కృష్ణ కాత్రగడ్డ




**అన్వేషనేత్రం,మిర్యాలగూడ జూన్ 26:**

తీవ్రమైన శ్వాసకోశ సమస్యలతో ఊపిరితిత్తులు పూర్తిగా దెబ్బతిని ప్రాణాపాయ స్థితికి చేరుకునే రోగులను కాపాడటంలో 'ఎక్మో' (ఎక్మో) సాంకేతిక విధానం కీలక పాత్ర పోషిస్తోందని యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ కన్సల్టెంట్ ట్రాన్స్‌ప్లాంట్ పల్మనాలజిస్ట్ డాక్టర్ తపస్వి కృష్ణ కాత్రగడ్డ తెలిపారు.మిర్యాలగూడ పట్టణంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె 'ఎక్మో సపోర్ట్ విత్ లంగ్ ట్రాన్స్‌ప్లాంటేషన్' విధానం విశిష్టతను వివరించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల రోగులకు అంతర్జాతీయ స్థాయి క్రిటికల్ కేర్ సేవలు అందుబాటులో ఉన్నాయని,ముఖ్యంగా చివరిదశ ఇంటర్‌స్టీషియల్ లంగ్ డిసీజ్ (ఐ ఎల్ డి), తీవ్రమైన శ్వాసకోశ వైఫల్యంతో బాధపడుతున్న వారికి ఈ విధానం ప్రాణరక్షణగా నిలుస్తోందని తెలిపారు. ఊపిరితిత్తులు రక్తానికి అవసరమైన ఆక్సిజన్‌ను అందించలేని పరిస్థితుల్లో 'వెనో-వీనస్ ఎక్మో' యంత్రం కృత్రిమ ఊపిరితిత్తుల్లా పనిచేస్తుందని వివరించారు.శరీరం నుంచి ఆక్సిజన్ లేని రక్తాన్ని తీసుకుని, దానికి ఆక్సిజన్ అందించి కార్బన్ డయాక్సైడ్‌ను తొలగించి తిరిగి శరీరంలోకి పంపుతుందని చెప్పారు. ఊపిరితిత్తుల మార్పిడి అవసరమైన రోగులకు దాత లభించే వరకు ప్రాణాలను నిలబెట్టేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందని తెలిపారు.ఎక్మో సపోర్ట్‌పై ఉన్న రోగులకు డబుల్ లంగ్ ట్రాన్స్‌ప్లాంటేషన్ నిర్వహించడం అత్యంత సంక్లిష్టమైన ప్రక్రియ అని, గుండె-ఊపిరితిత్తుల నిపుణులు, అనస్థీషియా వైద్యులు,ఐసీయూ బృందం సమన్వయంతో శస్త్రచికిత్స విజయవంతం చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.రక్తస్రావం,రక్తం గడ్డకట్టడం వంటి సవాళ్లను అధిగమిస్తూ ఈ చికిత్స నిర్వహిస్తామని తెలిపారు.శస్త్రచికిత్స అనంతరం ప్రత్యేక క్రిటికల్ కేర్ ప్రోటోకాల్స్,రిహాబిలిటేషన్ ద్వారా రోగులను ఎక్మో,వెంటిలేటర్ సపోర్ట్ నుంచి తొలగించి కొత్త ఊపిరితిత్తులతో స్వయంగా శ్వాస తీసుకునే స్థితికి తీసుకువస్తామని డాక్టర్ తపస్వి వివరించారు. ఊపిరితిత్తుల వ్యాధి చివరిదశకు చేరినా ఆశలు వదులుకోవాల్సిన అవసరం లేదని,అధునాతన వైద్య సదుపాయాలతో ప్రాణాలను కాపాడడం సాధ్యమవుతోందని ఆమె స్పష్టం చేశారు.విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్స్ మార్కెటింగ్ మేనేజర్ ఉమేష్, అసిస్టెంట్ మేనేజర్ రాంప్రకాష్‌తో పాటు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# .కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలారా ప్రక్రియపై అలర్ట్ గా ఉండండి




.అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షణ మన బాధ్యత
ఓటరు జాబితా సవరణలో అవకతవకలకు చెక్ పెట్టాలి..
.ప్రతి ఓటరును ప్రత్యక్షంగా కలిసి వివరాలు నిర్ధారించుకోండి..
ప్రజాస్వామ్య పరిరక్షణే మన ఏకైక లక్ష్యం
మీ.
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

# షాపల్లి గ్రామ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా సంతోష్ నియామకం

**నల్గొండ, జూన్ 26 (అన్వేషనేత్రం న్యూస్ ):**

నార్కెట్‌పల్లి మండలం షాపల్లి గ్రామ కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలిగా కన్యబోయిన సంతోష్‌ను నియమించారు. ఈ మేరకు ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షురాలు శ్రావణి శుక్రవారం నల్గొండలో ఆమెకు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ ఐఎన్‌టీయూసీ జాతీయ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎరగని నాగన్న గౌడ్ ఆధ్వర్యంలో యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. నూతన అధ్యక్షురాలు కన్యబోయిన సంతోష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షురాలు శ్రావణి, జాతీయ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎరగని నాగన్న గౌడ్, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాస్ నేత, అంబటి సోమన్నకు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికులు, మహిళలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.



# రైతు గా మారిన హాలియా మున్సిపాలిటీ చైర్మన్ శ్రీ చింతల చంద్రారెడ్డి గారు ??





"దేశానికి అన్నం పెట్టే రైతే నిజమైన అన్నదాత" అనే భావాన్ని చేతల్లో చూపిస్తూ నాగలి పట్టి భూమిని సాగు చేస్తున్న హాలియా మున్సిపాలిటీ చైర్మన్ శ్రీ చింతల చంద్రారెడ్డి గారు.
రైతు కష్టం అంటే కేవలం మాటల్లో చెప్పేది కాదు... పొలం దిగి చెమట చిందించినప్పుడే ఆ విలువ తెలుస్తుందని తన ఆచరణతో నిరూపిస్తున్నారు. పంట వెనుక రైతు శ్రమ, ఆశ, త్యాగం ఎంత గొప్పదో గుర్తు చేస్తూ రైతన్నల పట్ల తనకున్న గౌరవాన్ని చాటిచెప్పారు.
రైతు బాగుంటేనే గ్రామం బాగుంటుంది... గ్రామం బాగుంటేనే దేశం అభివృద్ధి చెందుతుంది అనే నమ్మకంతో రైతు సంక్షేమాన్ని ఎల్లప్పుడూ కోరుకునే ప్రజానాయకుడు చింతల చంద్రారెడ్డి గారు."నాగలి పట్టిన నాయకుడు... రైతు గుండె చప్పుడు అర్థం చేసుకున్న నాయకుడు... రైతు చెమట విలువ తెలిసిన ప్రజల మనిషి
జైజవాన్‌జైకిసాన్
రైతే అన్నదాత
చింతల చంద్రారెడ్డి ప్రజల నాయకుడు
రైతుకి అండగా ఉండే రైతు నాయకుడు హాలియా మున్సిపాలిటీ చైర్మెన్
చింతల చంద్రా రేడ్డి

# పారదర్శక ఓటర్ల జాబితాయే ప్రజాస్వామ్యానికి పునాది

### ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పిలుపు

ఉప్పల్ డివిజన్ 330,336,338,349,350 బూత్ లో"సర్" కార్యక్రమాన్ని పరిశీలించిన మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి గారు భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన (ూ×=) ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.పారదర్శక ఓటర్ల జాబితాయే ప్రజాస్వామ్యానికి పునాదిగా మారుతుందన్నారు. సర్ తో నిజమైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందీ



లేకుండా చూసుకోవాలి సూచించారు.ఉప్పల్ డివిజన్ లో ప్రారంభమైన సర్ ను ఈరోజు రజితపరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ డివిజన్ పరిధిలోని క్షేత్ర స్థాయిలో పరిశీలించి బీఎల్‌ఓలకు, బీఎల్‌ఏలకు తగు సూచనలు చేశారు.ూ×= ప్రక్రియ యొక్క ప్రాముఖ్యత
రాష్ట్రంలో ఎన్నికల సంఘం చేపట్టిన ఈ కార్యక్రమం అత్యంత కీలకమైనదని ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు.మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ గారి ఆదేశాల మేరకు మనం ఈ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పూర్తి బాధ్యతతో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది సామాన్యుడికి ఉన్న అతిపెద్ద ఆయుధమన్నారు. పారదర్శకంగా - నిష్పక్షపాతంగా సర్ సవరణ జరిగేలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉప్పల్ డివిజన్ లో ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సాగేలా మన దీూాలు అందరూ క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలన్నారు.ఒక్క ఓటు కూడా పోకుండా చూసుకోవాలని కోరారు. అర్హులైన, నిజమైన ఒక్క ఓటరు పేరు కూడా పొరపాటున కూడా ఓటర్ల జాబితా నుండి తొలగిపోకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకునేలా మన ఏజెంట్లు నిరంతరం పర్యవేక్షించాలన్నారు.ఓటర్ల సవరణ లేదా నమోదు ప్రక్రియలో సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారికి సులభంగా అవగాహన కల్పించేలా మనం సహాయపడాలన్నారు. బాధ్యతలు మన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ముఖ్యంగా బూత్ లెవల్ ఏజెంట్లు ప్రతి బూత్ పరిధిలో ఇళ్లను సందర్శించి ఓట్ల వివరాలను పరిశీలించాలన్నారు.కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ సీనియర్ నాయకులు ఈగ ఆంజనేయులు ముదిరాజ్ గారు,లింగంపల్లి రామకృష్ణ, సల్ల ప్రభాకర్ రెడ్డి, తుమ్మల దేవి రెడ్డి, అలుగుల అనిల్, అల్వాల్ భాస్కర్, జనగాం రామకృష్ణ, సురేష్, లక్ష్మణ్, బాల్రాజ్, అశ్విని, మహంకాళి రాజు,రంగుల శేఖర్, ప్రశాంత్ రెడ్డి, శేఖర్ రెడ్డి, నాగూర్ భాష, విజయ్, పావని, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు






# చేనేత కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి

జై పద్మశాలి
జై మార్కండేయ
జై చేనేత
కొండా దంపతుల నాయకత్వం వర్ధిల్లాలి
కొండా మా అండ

పెద్దన్న ఆరెపల్లి రాజేందర్ అన్నగారికి హృదయ పూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు...
మీ...
డాక్టర్. మడికొండ శ్రీను.






రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా దక్కదని ప్రజల తీర్పు స్పష్టం చేస్తుంది. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన ఆ పార్టీకి తెలంగాణలో మరింత రాజకీయ తిరస్కరణ తప్పదని మేము విశ్వసిస్తున్నాం.
-- హెచ్.ఆర్. మోహన్
అధికార ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ

సూర్యాపేట స్థానిక 37 వ వార్డులో ూ × = కార్యక్రమంలో పాల్గొన్న సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ సేవాదల్ జిల్లా అధ్యక్షులు ఆలేటి. మాణిక్యం
జై కాంగ్రెస్, జై టైగర్ శ్రీ రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు, జై కాంగ్రెస్ సేవాదల్





# 28న సీఎం బహిరంగ సభకు భారీ ఏర్పాట్లు.. 60 వేల మందిని సమీకరిస్తాం: మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

**నల్లగొండ, జూన్ 26 ( అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

ఈ నెల 28న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనగల్‌లో నిర్వహించే శంకుస్థాపన కార్యక్రమం అనంతరం నల్లగొండ ఎన్జీ కళాశాల మైదానంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నల్లగొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శిబిర కార్యాలయంలో గుమ్ముల మోహన్ రెడ్డి అధ్యక్షతన బహిరంగ సభ ఏర్పాట్లపై, ఓటరు సవరణ కార్యక్రమంపై పార్టీ ప్రజాప్రతినిధులు, బూత్ స్థాయి నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 28న జరిగే ముఖ్యమంత్రి సభ చారిత్రాత్మకంగా నిలిచేలా పార్టీ శ్రేణులంతా పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఓటరు సవరణ కార్యక్రమంపై ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని సూచించారు. బూత్ స్థాయి కార్యకర్తలంతా అప్రమత్తంగా ఉండి ఓటర్ల వివరాలను పరిశీలించాలని కోరారు. ఎన్జీ కళాశాల మైదానంలో జరిగే సభకు నల్లగొండ నియోజకవర్గం నుంచి



60 వేల మందికి పైగా ప్రజలను సమీకరిస్తామని తెలిపారు. ప్రతి గ్రామం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరుకావాలని పిలుపునిచ్చారు. కనగల్‌లో రూ.13 వేల కోట్ల వ్యయంతో చేపట్టనున్న రహదారులు, భవనాల శాఖ రహదారి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారని, అలాగే రూ.250 కోట్లతో మెడికల్ కళాశాల నుంచి దుప్పలపల్లి వరకు నిర్మించనున్న రహదారికి కూడా శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, రూ.430 కోట్లతో ఎస్ఎల్‌బీసీ కాలువ లైనింగ్ పనులు కూడా జరుగుతున్నాయని పేర్కొన్నారు. సభలో ముఖ్యమంత్రి నియోజకవర్గానికి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను ప్రకటించే అవకాశం ఉందన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పాశం రామ్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. బహిరంగ సభను విజయవంతం చేసేందుకు పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమీర్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మీ శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్లు ఆలకుంట నాగరత్నం రాజు, పాశం సంపత్ రెడ్డి, కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చేతుల మీదుగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ చేయాలి: సీపీఎం డిమాండ్



**నల్లగొండ, జూన్ 26 (అన్వేషనేత్రం ప్రతినిధి ):**

నల్లగొండలో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ముఖ్యమంత్రి చేతుల మీదుగా అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, 2017లో అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం 552 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించిందని, 2023లో లాటరీ విధానంలో లబ్ధిదారులను ఎంపిక చేసినప్పటికీ మౌలిక సదుపాయాల కొరత కారణంగా ఇళ్లను అప్పగించలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీపీఎం ఆధ్వర్యంలో పలు ఆందోళనలు నిర్వహించడంతో ప్రభుత్వం స్పందించి, జీవో నెం.30 ప్రకారం నవంబర్ చివరి నాటికి ఇళ్లను అందజేస్తామని ప్రకటించిందని చెప్పారు. మౌలిక సదుపాయాల కోసం నిధులు కేటాయించి పనులను వేగంగా పూర్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. జూన్ 28న ముఖ్యమంత్రి నల్లగొండ పర్యటనకు వస్తున్న నేపథ్యంలో ఆయన చేతుల మీదుగా లబ్ధిదారులకు ప్రొసీడింగ్ ఆర్డర్లు అందజేసి ఇళ్లను స్వాధీనం చేయాలని కోరారు. గత మూడు సంవత్సరాలుగా లాటరీలో పేరు వచ్చినా అద్దె ఇళ్లలో ఉంటూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న లబ్ధిదారులను ప్రభుత్వం ఆదుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఇళ్లను ఖాళీగా ఉంచడంతో గతంలో ఆకతాయిలు ధ్వంసం చేయడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రాలుగా మారిన విషయం తెలిసిందేనని పేర్కొన్నారు. ప్రస్తుతం మౌలిక సదుపాయాలు పూర్తయినందున ఆలస్యం చేయకుండా లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించాలని, లేకపోతే ప్రజాధనం వృథా కావడంతో పాటు పేద కుటుంబాలు మరింత ఇబ్బందులు పడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, అవుట రవీందర్, దండెంపల్లి సరోజ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటన హెచ్చరిక

**నల్లగొండ, జూన్ 26 ( అన్వేషనేత్రం ):**



నల్గొండ జిల్లా పర్యటనకు వస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి జిల్లాలోని ప్రజా, విద్యార్థి, నిరుద్యోగ సమస్యలతోనే స్వాగతం పలుకుతామని మహాత్మా గాంధీ యూనివర్సిటీ ాాదీ్వూ అధ్యక్షుడు హనుమాన్ చారి తెలిపారు. గత రెండేళ్లుగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆరోపించారు. యూనివర్సిటీలను తక్షణమే ప్రక్షాళన చేసి, తగిన బడ్జెట్ కేటాయించడంతో పాటు విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే సీఎం పర్యటన సందర్భంగా సమస్యలతోనే నిరసన వ్యక్తం చేస్తామని హనుమాన్ చారి హెచ్చరించారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం

జగద్గిరిగుట్ట 280 డివిజన్ భూదేవి హిల్స్ లో జరిగినటువంటి మొదటి రోజు ా×= ఓటర్ సమగ్ర సవరణ భాగంగా దీూా ఆఫీసర్ తో పాటు దగ్గర ఉండి ఇంటింటికి తిరిగి పరిశీలించిన మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కావలి చంద్రయ్య గారు . ఈ కార్యక్రమంలో ఓటర్లు మరియు ఇతర ఏజెంట్లు పాల్గొన్నారు....

ఇట్లు
టీం కావలి చంద్రయ్య
మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్

## గుర్తూరు గ్రామంలో అంగరంగ వైభవంగా ప్రారంభమైన అంగడి సంత

మొహరం పండుగ సందర్భంగా గుర్తూరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో, గ్రామ సర్పంచ్ శ్రీ విసంపల్లి కవిత బాలకృష్ణ గారి అధ్యక్షతన గుంజేడు ముసలమ్మ ఆవరణ మరియు క్రీడా ప్రాంగణంలో అంగడి సంత అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సోమరం గ్రామ సర్పంచ్ శ్రీ కొమురవెల్లి లింగమూర్తి గారు, కానాపురం గ్రామ



సర్పంచ్ శ్రీ ఎండి మై పాషా గారు, సోమరం గ్రామ వార్డు సభ్యులు శ్రీ దామోదర్ గారు, ప్రముఖ వ్యాపారవేత్త శ్రీ రమేష్ సేటు గారు హాజరై సంతను ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలో ప్రతి శుక్రవారం నిర్వహించే అంగడి సంత రైతులు, కూరగాయల విక్రేతలు, చిన్న వ్యాపారులు మరియు గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గ్రామ ఆర్థికాభివృద్ధికి, స్థానిక వ్యాపారాల ప్రోత్సాహానికి ఈ సంత దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి, మహిళా సంఘాల సభ్యులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, యువత, గ్రామ పెద్దలు మరియు అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఇట్లు
లిశ్రీ విసంపల్లి




## మొహరం పండుగ మనకు ఐక్యతను, అంకితభావాన్ని నేర్పుతుంది.

కులమతాలకు అతీతంగా అందరం కలిసికట్టుగా ఉంటూ, సమాజ పురోగతికి కృషి చేద్దాం.
ప్రజలందరికీ మొహర్రం శుభాకాంక్షలు





## బీజేపీ ఎస్సీ మోర్చా నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా బాకి నరసింహ నియామకం

**నల్లగొండ జూన్ 26 (అన్వేషనేత్రం ):**


బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ శ్రీ ఎన్. రాంచందర్ రావు ఆదేశాల మేరకు ఎస్సీ మోర్చా నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా శ్రీ బాకి నరసింహను నియమించినట్లు పార్టీ వర్గాలు ప్రకటించాయి. కాకులకొండారం గ్రామానికి చెందిన బాకి నరసింహ 1999 నుంచి బీజేపీ కార్యకర్తగా కొనసాగుతున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా, మండల స్థాయిలో దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి, మండల అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. అలాగే ఉమ్మడి నల్గొండ జిల్లా దళిత మోర్చా కార్యదర్శిగా, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా, విద్యా కమిటీ వైస్ చైర్మన్, చైర్మన్ పదవుల్లో కూడా సేవలందించారు. ప్రస్తుతం ఆయన గ్రామ పంచాయతీలో వార్డు సభ్యులుగా కొనసాగుతున్నారు.





## యాదగిరిగుట్ట బీసీ కాలనీలో మొహారం వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు.





యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని బీసీ కాలనీలో నిర్వహించిన మొహారం పండుగ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ముస్లిం సోదరులు, యువకులు మరియు పెద్దలు ఎమ్మెల్యే గారికి ఘన స్వాగతం పలికారు. మొహారం పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన పీర్ల వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే గారు సంప్రదాయబద్ధంగా పీర్లకు దట్టీలను సమర్పించి తన భక్తి, గౌరవాన్ని చాటుకున్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, సమాజంలో సామరస్యం, సోదరభావం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ మొహారం పండుగ త్యాగం, ధర్మం మరియు మానవతా విలువలకు ప్రతీక అని పేర్కొన్నారు. అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవం, సహనం మరియు ఐక్యతతో జీవించడం తెలంగాణ సంస్కృతికి నిదర్శనమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు. మొహారం వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.

## కోదాడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

రాష్ట్రం మొత్తం ఓటర్ల ఇంటింటికి సర్వే ా.×.= సర్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారు మరియు తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి గారి ఆదేశాల మేరకు గౌరవనీయులు కోదాడ నియోజకవర్గ శాసన సభ్యురాలు అమ్మ కెప్టెన్ ఉత్తమ్ పద్మావతి రెడ్డి గారు సూచన ల మేరకు మరియు కోదాడ పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ గౌరవ శ్రీమతి ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు గారు ఈరోజు స్థానిక కోదాడ పట్టణ 34 వ వార్డులో 34 వార్డు కౌన్సిలర్ గౌరవ .శ్రీమతి గంధం బాలేంద్ర -పాండుగార్ల ఆధ్వర్యంలో :-34 వార్డు బూత్ నెంబర్లు 202 . మరియు 203 .బి ఎల్ ఓ లతో స్థానిక వార్డు ఆల్ పార్టీ పెద్దలతో ఇంటింటికి ఓటర్ సర్వే సర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ప్రతి ఓటర్ కి. యాన్యుమరేషన్ పత్రాలు ఇవ్వటం. ప్రతి ఒక్క ఓటర్కు అవగాహన కల్పించడం జరుగుతుంది పేదల ఓట్లు పోతే వాళ్ళ ఆధార్ రేషన్ కార్డు పోతాయని చెప్పడం జరిగింది ప్రతి బిఎల్ఓ ఇంటికి కనీసం మూడుసార్లు





సందర్శిస్తారు అని చెప్పడం జరిగింది. మీకు యానిమేషన్ పత్రం నింపటం రాకపోతే బిఎల్వోలు నింపుతాను చెప్పడం జరిగింది. ప్రతి పౌరుడు ఓటు హక్కును పోనివ్వకుండా కాపాడాల్సిన బాధ్యత మనపై ఉన్నది కాబట్టి మనం అందరం అప్రమత్తంగా ఉండాలని చెప్పడం జరిగింది ఓటు హక్కు మన జన్మ హక్కు.

మీ
శ్రేయోభిలాషి
కోదాడ మున్సిపాలిటీ 34 వార్డు కౌన్సిలర్ గౌరవ శ్రీమతి గంధం బాలేంద్ర పాండు



# యాదగిరిగుట్టలో "ఛాత్రోన్ కీ గూంజ్" కార్యక్రమాన్ని నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ,డీసీసీ అధ్యక్షుడు బీర్ల అయిలయ్య గారు

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని యాదగిరిగుట్ట పట్టణంలో భారత లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ గారు రాజస్థాన్‌లోని కోటలో విద్యార్థులు, యువత సమస్యలను తెలుసుకుని వారి గొంతుకగా ప్రారంభించిన "ఛాత్రోన్ కీ గూంజ్" (విద్యార్థుల స్వరం) కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు శ్రీ బీర్ల అయిలయ్య గారు వేలాది మంది విద్యార్థులు, యువతతో కలిసి పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు ..ఈ సందర్భంగా రాజస్థాన్ కోట లో రాహుల్ గాంధీ గారు మాట్లాడిన







అంశాలను రాజుణ స్క్రిన్ లో వీక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళ కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి, యూత్ కాంగ్రెస్ ఇంచార్జి భవ్యశ్రీ ,యూత్ కాంగ్రెస్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఫైజర్, ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ రణధీర్ గారు,మున్సిలల్ చైర్ పర్సన్స్,యూత్ కాంగ్రెస్ నాయకులు, చీూఖ× నాయకులు,సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ, విద్యార్థులు మరియు యువత ఎదుర్కొంటున్న సమస్యలను దేశవ్యాప్తంగా వెలుగులోకి తీసుకురావడమే "ఛాత్రోన్ కీ గూంజ్" కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. నాణ్యమైన విద్య, పారదర్శకమైన పరీక్షల వ్యవస్థ, ఉద్యోగాల భర్తీ, యువతకు సమాన అవకాశాలు కల్పించడం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే విధానాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని, యువత ఆశయాలకు అండగా నిలవడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తన అభిప్రాయాన్ని స్వేచ్ఛగా వ్యక్తపరచే హక్కు కలిగి ఉండాలని, వారి సమస్యలు ప్రభుత్వాల దృష్టికి చేరేలా ఈ కార్యక్రమం వేదికగా నిలుస్తుందని అన్నారు. వేలాది మంది యువత, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సమస్యలు, అభిప్రాయాలు, ఆకాంక్షలను వెల్లడించారు. కార్యక్రమంలో విద్య, ఉద్యోగాలు, పోటీ పరీక్షల నిర్వహణలో పారదర్శకత, నైపుణ్యాభివృద్ధి, యువత సాధికారత వంటి అంశాలపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థి నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సమ్మేళనాని విజయవంతం చేయండి: డాక్టర్ పిడమర్తి రవి



జూన్ 28 ఆదివారం సాయంత్రం 4 గంటలకు జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పిడమర్తి రవి పిలుపునిచ్చారు. ఈరోజు ఉస్మానియా యూనివర్సిటీ ఎన్సిసి గేట్ దగ్గర దీూఖీ ఓయూ అధ్యక్షులు కల్వకుర్తి శ్రీశైలం ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సమ్మేళన గోడపత్రికను విడుదల చేసిన అనంతరం పిడమర్తి రవి గారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు భాగంగా 250 గజాల ఇంటి స్థలం ఉద్యమకారులకు గుర్తింపు కార్డు అదే విధంగా పింఛన్ ఇవ్వాలని ప్రధాన డిమాండ్తో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సమ్మేళనం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తెలంగాణ ఉద్యమకారులు వేల సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దీూఖీ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్, తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర నాయకులు రింగు రాంబాబు, దీూఖీ ఓయూ ఉపాధ్యక్షులు ఆరెకంటి శ్రీకాంత్, మీసాల మహేష్,కళాకారులు పిడమర్తి రాంబాబు, భూక్య హరినాయక్, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల అభ్యున్నతికి పునాది వేసింది ఇందిరా గాంధీ: ఎమ్మెల్యే బాలు నాయక్

నల్లగొండ,జూన్ 26 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):



గిరిజనుల సామాజిక, ఆర్థిక, రాజకీయ అభ్యున్నతికి మాజీ ప్రధాని ఇందిరా గాంధీ బలమైన పునాది వేశారని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. గిరిజనులకు రిజర్వేషన్లు అమలులోకి వచ్చి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా తెలంగాణవ్యాప్తంగా నిర్వహిస్తున్న గిరిజన రిజర్వేషన్ల స్వర్ణోత్సవ బస్సు యాత్రలో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో నిర్వహించిన కార్నర్ సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజనులు విద్య, ఉద్యోగాలు, ప్రజాప్రతినిధ్య రంగాల్లో ఎదగడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన రిజర్వేషన్లు కీలక మైలురాయిగా నిలిచాయని పేర్కొన్నారు. గిరిజనులకు రాజ్యాంగబద్ధ హక్కులు కల్పించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని, వాటి ఫలితంగానే నేడు గిరిజన యువత వివిధ ఉన్నత స్థానాల్లో రాణిస్తోందని చెప్పారు. గిరిజనుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ కట్టుబడి ఉంటుందని బాలు నాయక్ స్పష్టం చేశారు. గిరిజనులను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడంలో ఇందిరా గాంధీ పాత్ర చిరస్మరణీయమని, అందుకే గిరిజన సమాజం ఆమెను ప్రేమతో "గిరిజనుల తల్లి"గా గుర్తుంచుకుంటోందని అన్నారు. గిరిజన రిజర్వేషన్ల చరిత్రతో పాటు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకే స్వర్ణోత్సవ బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గిరిజనుల సాధికారత కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

## లక్ష్మాపురం రిజర్వాయర్ పనులు వెంటనే పూర్తి చేయాలి: సీపీఐ(ఎం)



నల్లగొండ, జూన్ 26 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):

నాంపల్లి మండలంలోని లక్ష్మాపురం రిజర్వాయర్ పనులను వేగవంతం చేసి, అవసరమైన నిధులు కేటాయించి తక్షణమే పూర్తి చేయాలని సీపీఐ(ఎం) నల్గొండ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నాంపల్లిలో నిర్వహించిన సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. లక్ష్మాపురం రిజర్వాయర్ పూర్తయితే ఈ ప్రాంత రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు అధ్వానంగా మారాయని, బంగారుగడ్డ నుంచి కొత్తబాయి వరకు డబుల్ రోడ్డు మంజూరై ఏళ్లు గడిచినా పనులు ప్రారంభం కాలేదని విమర్శించారు. దీంతో ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని, లేకుంటే ప్రజలతో కలిసి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ సమస్యల పరిష్కారానికి మునుగోడు ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని పెండింగ్ పనులను పూర్తిచేయించాలని కోరారు. వర్షాకాలంలో గ్రామీణ రహదారులు చిత్తడిగా మారడంతో పాటు పారిశుధ్య సమస్యలు పెరిగి ప్రజలు అంటువ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న యూరియా యాప్ విధానాన్ని రద్దు చేసి, నాణ్యమైన విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. కల్తీ ఎరువుల విక్రయాలను అరికట్టేందుకు అధికారులు నిరంతర తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, ఉపాధ్యాయుల కొరత, తరగతి గదుల సమస్యలపై మండలవ్యాప్తంగా సర్వే నిర్వహించి, వాటి పరిష్కారం కోసం సీపీఐ(ఎం) ఉద్యమిస్తుందని తెలిపారు. సమావేశంలో సీపీఐ(ఎం) నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, నాంపల్లి రమణ, కొమ్ము ముఖేష్, పల్లెటి వెంకటయ్య, కొమ్ము లక్ష్మయ్య, రాజు, పాల్గొన్నారు.

## నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా యాంటీ డ్రగ్స్ అవగాహన సదస్సు

నేరేడుచర్ల, జూన్ 26: అన్వేషనేత్రం

కల్లూరు గ్రామంలో నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై (యాంటీ డ్రగ్స్) ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నేరేడుచర్ల సబ్ ఇన్స్పెక్టర్ (ా×) గారి పర్యవేక్షణలో జరిగిన ఈ సదస్సులో గ్రామ ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ గారు మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల అలవాటు వల్ల కలిగే అనర్థాలను వివరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామంలో ఎవరైనా గంజాయి లేదా ఇతర నిషేధిత డ్రగ్స్ విక్రయించినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట




# కెనడా- బోస్నియా మ్యాచ్ డ్రా

: ఫిఫా ప్రపంచ కప్ 2026 గ్రూప్-బీ ప్రారంభ మ్యాచ్ ఫుట్‌బాల్ అభిమానుల్లో తీవ్ర ఉత్కంఠను రేపింది. టొరంటోలోని బీఎమ్ఓ స్టేడియం వేదికగా జరిగిన పోరులో సహ ఆతిథ్య దేశమైన కెనడా, బోస్నియా-హెర్జెగోవినా జట్ల మధ్య జరిగిన మ్యాచ్ 1-1 గోల్స్‌తో డ్రాగా ముగిసింది. మ్యాచ్ చివరి వరకు బోస్నియా ఆధిక్యంలో ఉంది. అందరూ ఆ జట్టే గెలుస్తుందని అనుకున్నారు. కానీ, చివరి నిమిషాల్లో కెనడా స్టార్ స్ట్రైకర్ కైల్ లారిన్ సబ్‌స్ట్యూట్‌గా వచ్చి అద్భుతమైన గోల్ చేశాడు. దీంతో జట్టును పరాజయం నుంచి రక్షించాడు. దీంతో ఈ టోర్నీలో ఇరు జట్లు చెరో పాయింట్‌తో తమ ఖాతాలను తెరిచాయి. ఇదిలా ఉండగా, అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లో కెనడా ఇప్పటివరకు ఆడిన ఏడు ప్రపంచకప్ మ్యాచ్‌ల్లో ఒక్క దాంట్లో కూడా గెలవకపోవడం గమనార్హం. మ్యాచ్ ప్రారంభమైన రెండో నిమిషంలోనే కెనడాకు గోల్ ఖాతా తెరవడానికి అవకాశం లభించింది. లూక్ డి ఫౌగెరోల్స్‌కు గోల్ పోస్ట్ సమీపంలో బంతి అందింది. కానీ, అతను గోల్ కొట్టడంలో విఫలమయ్యాడు. ఆ మరుసటి నిమిషంలోనే బోస్నియా కూడా ఎదురుదాడికి దిగింది. లభించిన ఫ్రీ కిక్‌ను గోల్‌గా మార్చడంలో బోస్నియా ఆటగాడు మెమిచ్ తడబడ్డాడు. మ్యాచ్ 10వ నిమిషంలో కెనడాకు గట్టి షాక్ తగిలింది. బోస్నియా ఆటగాడు మెమిచ్‌ను ప్రమాదకరంగా కింద పడేసినందుకు కెనడా డిఫెండర్ అలిస్టైర్ జాన్‌స్టన్‌కు అంపైర్ పసుపు కార్డు చూపించారు. మ్యాచ్ 21వ నిమిషంలో బోస్నియాకు లభించిన కార్నర్ కిక్‌ను ఆ దేశ ఆటగాడు ఇవాన్ బేసిక్ అత్యంత చాకచక్యంగా డి-బాక్స్ లోకి పంపాడు. అక్కడ సిద్ధంగా ఉన్న సీద్ కొలాసినాక్ ఆ బంతిని ఫ్లిక్ చేయగా, కేవలం రెండు గజాల దూరం నుంచి జోవో లుకిచ్ అద్భుతమైన హెడర్‌తో బంతిని గోల్ పోస్ట్‌లోకి పంపాడు. జోవో లుకిచ్‌కు ఇది అంతర్జాతీయ కెరీర్‌లో మొదటి గోల్ కావడం విశేషం. అంతేకాకుండా, 2014 తర్వాత ప్రపంచకప్‌లో బోస్నియా సాధించిన తొలి గోల్ ఇదే. ఈ గోల్‌తో బోస్నియా 1-0 తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. బోస్నియా ఖాతాలో గోల్ పడటంతో కెనడా ఒత్తిడిలో పడింది. స్టార్ ఆటగాడు జోనాథన్ డేవిడ్ గోల్ కోసం కొన్ని మంచి అవకాశాలను సృష్టించినప్పటికీ, బోస్నియా డిఫెండర్లు వాటిని తిప్పికొట్టారు. అయితే, సెకండాఫ్‌లో కెనడా చాకచక్యంగా ఆడింది. 53వ నిమిషంలో కెనడాకు మంచిఅవకాశం లభించింది.

# సెంచరీతో ఇషాన్ కిషన్ అరుదైన ఘనత!

టీమిండియా యువ బ్యాటర్ ఇషాన్ కిషన్ అరుదైన ఘనతను సాధించాడు. వన్డేల్లో అత్యంత వేగంగా 1000 పరుగుల మైలురాయి అందుకున్న ఆరో భారత బ్యాటర్‌గా నిలిచాడు. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా అఫ్గానిస్థాన్‌తో బుధవారం లక్నో వేదికగా జరిగిన రెండో వన్డేలో సెంచరీ చేయడం ద్వారా ఇషాన్ కిషన్ ఈ ఫీట్ సాధించాడు.కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి అద్వితీయమైన బ్యాటింగ్ చేసిన ఇషాన్ కిషన్ 71 బంతుల్లో 14 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో సెంచరీ మార్క్ అందుకున్నాడు. ఇషాన్ కిషన్‌కు ఇది రెండో వన్డే శతకం. 79 బంతుల్లో 14 ఫోర్లు, 7 సిక్సర్ల సాయంతో 125 పరుగులు చేసి క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. శుభ్‌మన్ గిల్‌తో కలిసి మూడో వికెట్‌కు 224 పరుగులు జోడించాడు.అయితే ఈ మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ తన 33వ పరుగుతో వన్డేల్లో 1000 పరుగుల మైలురాయి అందుకున్నాడు. ఈ మ్యాచ్‌కు ముందు అతను 28 మ్యాచ్‌ల్లో 967 పరుగులు చేశాడు. అయితే 966 బంతుల్లోనే ఇషాన్ కిషన్ 1000 పరుగులు చేయడం గమనార్హం. వన్డేల్లో అతి తక్కువ బంతుల్లో 1000 పరుగులు చేసిన భారత ఆటగాళ్ల జాబితాలో ఇషాన్ కిషన్ ఆరో స్థానంలో నిలిచాడు. ఈ జాబితాలో హార్దిక్ పాండ్యా, కేదార్ జాదవ్, కపిల్ దేవ్, శుభ్‌మన్ గిల్, ఎంఎస్ ధోనీ ఇషాన్ కిషన్ కంటే ముందు వరుసలో ఉన్నారు.ఇషాన్ కిషన్‌తో పాటు శుభ్‌మన్ గిల్ కూడా శతకంతో చెలరేగడంతో ఈ మ్యాచ్‌లో భారత్ భారీ స్కోర్ దిశగా దూసుకెళ్తోంది. వన్డేల్లో అఫ్గానిస్థాన్‌పై అత్యంత వేగంగా సెంచరీ నమోదు చేసిన మూడో బ్యాటర్‌గా కూడా ఇషాన్ కిషన్ నిలిచాడు. ఇయాన్ మోర్గాన్, రోహిత్ శర్మ మాత్రమే ఈ జాబితాలో ఇషాన్ కిషన్ కంటే ముందున్నాడు.



# యశస్వి జైస్వాల్ ఆల్‌ఫార్మాట్ ప్లేయర్

టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌పై మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ ప్రశంసల జల్లు కురిపించాడు. యశస్వి జైస్వాల్ ఆల్‌ఫార్మాట్ ప్లేయర్ అని, అతనికి వన్డేల్లో అవకాశం కల్పించాలని సూచించాడు. వైట్‌బాల్ క్రికెట్ ఆడే సామర్థ్యం యశస్వి జైస్వాల్‌కు ఉందని, కానీ జట్టులో చోటు లేదని తెలిపాడు.టెస్ట్ ఫార్మాట్‌లో రెగ్యులర్ ఓపెనర్‌గా కొనసాగుతున్న యశస్వి జైస్వాల్‌కు వన్డే ఫార్మాట్‌లో మాత్రం అవకాశం దక్కడం లేదు. రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ ఓపెనర్‌గా బరిలోకి దిగుతుండటంతో యశస్వికి వన్డే టీమ్‌లో చోటు లేకుండా పోయింది. ఒకవేళ వచ్చినా ఎక్కువగా బెంచ్‌కే పరిమితం కావాల్సి వస్తోంది. తాజాగా విరాట్ కోహ్లీ గాయంతో యశస్వి జైస్వాల్‌కు అఫ్గాన్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడే అవకాశం వచ్చింది. కానీ తుది జట్టులో అవకాశం దక్కుతుందా? అంటే అవునని చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలోనే వీరేంద్ర సెహ్వాగ్.. భవిష్యత్తులో యశస్వి జైస్వాల్ మూడు ఫార్మాట్లలో ఆడుతాడని జోస్యం చెప్పాడు. 'యశస్వి జైస్వాల్ ఇప్పటివరకు కేవలం నాలుగు వన్డేలు మాత్రమే ఆడాడు. అందులో ఒక సెంచరీ నమోదు చేశాడు. కానీ తర్వాత అతనికి అవకాశాలు రాలేదు. ఎందుకంటే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఓపెనర్‌గా బరిలోకి దిగుతున్నాడు. రోహిత్ శర్మ ఇంకా వన్డేల్లోనూ కొనసాగుతున్నాడు. దాంతో ఓపెనర్ స్లాట్ ఖాళీగా లేదు. త్వరలోనే రోహిత్ వన్డేలకు వీడ్కోలు పలికే అవకాశం ఉంది.అప్పుడు యశస్వి జైస్వాల్‌కు ఓపెనర్‌గా అవకాశం దక్కుతుంది. అయితే అతనికి రుతురాజ్ గైక్వాడ్ నుంచి పోటీ తప్పదు. జట్టులోకి ముగ్గురు ఓపెనర్లను తీసుకుంటే మాత్రం యశస్వి జైస్వాల్ తప్పకుండా ఉంటాడు. ఇప్పుడు కూడా రోహిత్, గిల్ ఇతర క్రికెటర్ ఎవరైనా అందుబాటులో లేకుంటే యశస్వి జైస్వాల్‌కే తుది జట్టులో చోటు దక్కుతుంది. అంతేకానీ, సరిగ్గా ఆడకపోవడం వల్ల యశస్విని పక్కన పెట్ట లేదు. ఛాన్స్ వచ్చినప్పుడు చక్కగా ఆడాడని మాత్రం మరవకూడదు. మరో ప్లేయర్ ఇషాన్ కిషన్‌కు కూడా ఎక్కువగా వన్డే ఫార్మాట్‌లో అవకాశాలు దక్కడం లేదు. అతను ఈ ఫార్మాట్‌లో ఫాస్టెస్ట్ డబుల్ సెంచరీ చేశాడు. అతను పరిగణనలోకి తీసుకోవాల్సిన క్రికెటర్. అయితే యశస్వి జైస్వాల్‌కు రాబోయే కాలంలో అన్ని ఫార్మాట్లలోనూ చోటు కల్పించాల్సిన అవసరం ఉంది.'అని సెహ్వాగ్ చెప్పుకొచ్చాడు. వీరేంద్ర సెహ్వాగ్ వ్యాఖ్యలతో మాజీ క్రికెటర్ మనోజ్ తివారి కూడా ఏకీభవించాడు. యశస్వి జైస్వాల్‌ను తప్పకుండా జట్టులోకి తీసుకోవాలని సూచించాడు. వన్డే ప్రపంచకప్ 2027 తర్వాత ఇద్దరూ క్రికెటర్లు రిటైర్మెంట్ తీసుకుంటారని, వారి స్థానాలను భర్తీ చేసే ఆటగాళ్లలో యశస్వికే తొలి ప్రాధాన్యత ఇవ్వాలని తివారి అభిప్రాయపడ్డాడు.

అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# సినిమా CINEMA



# బాక్సాఫీస్ వద్ద కాక్‌టెయిల్-2 సంచలనం

బాలీవుడ్‌లో మోస్ట్ అవెటెడ్ సీక్వెల్ మూవీగా థియేటర్లలోకి వచ్చింది 'కాక్‌టెయిల్ 2'. షాహిద్ కపూర్, రష్మిక మందన్న, కృతి సనన్ జంటగా హోమీ అదాజానియా దర్శకత్వంలో వచ్చిన కాక్‌టెయిల్ బాక్సాఫీస్ వద్ద అదిరిపోయే ఓపెనింగ్స్ రాబట్టింది. మొదటి వీకెండ్‌లోనే ఈ సినిమా ఇండియా వ్యాప్తంగా భారీ వసూళ్లతో దూసుకెళ్తోంది. మూడు రోజుల్లోనే మంచి హోల్డ్ సాధించి ట్రేడ్ వర్గాల్లో పాజిటివ్ వైబ్స్ క్రియేట్ చేసింది. ఈ సినిమా బాక్సాఫీస్ ప్రయాణాన్ని గమనిస్తే.. మొదటి రోజు నుంచే సాలిడ్ కలెక్షన్లు నమోదయ్యాయి. మొదటి రోజు రూ. 115.39 కోట్లు, రెండవ రోజు రూ. 19.25 కోట్లు, మూడవ రోజు ఆదివారం రూ. 20.22 కోట్లు రాబట్టి సూపర్ స్ట్రాంగ్ గా హోల్డ్ చేసింది. మొత్తంగా చూసుకుంటే మూడు రోజుల మొదటి వీకెండ్‌లో 'కాక్‌టెయిల్ 2' ఆల్ ఇండియా ట్రాక్డ్ గ్రాస్ కలెక్షన్స్ రూ. 54.86 కోట్లకు అటు ఇటుగా నమోదు చేసింది. సీక్వెల్ హైప్ కు తోడు మౌత్ టాక్ బాగుండటంతో సాలిడ్ కలెక్షన్స్ రాబట్టింది. బాలీవుడ్ బాక్సాఫీస్ పరంగా ఇదొక అద్భుతమైన వీకెండ్ ఓపెనింగ్ అని చెప్పొచ్చు. అయితే పోటీలో మరే ఇతర సినిమాలు లేకపోవడం ఈ సినిమా రన్ కు కాస్త కలిసొచ్చే అంశం. మరి వీక్‌డేస్‌లో ఈ సినిమా ఎలాంటి ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుందో చూడాలి. రూ. 150కోట్లతో తెరకెక్కిన కాక్‌టెయిల్ 2 ఫైనల్ రన్ లో ఎంత సాధిస్తుందో చూడాలి.



# బాహుబలి: ది ఎటర్నల్ వార్

కీలక అప్‌డేట్‌ను అందించిన ప్రభాస్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ అభిమానులకు మరో సర్‌ప్రైజ్ అందించారు. ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 'బాహుబలి' ఫ్రాంచైజీ నుంచి వస్తున్న కొత్త యానిమేషన్ ప్రాజెక్ట్ 'బాహుబలి: ది ఎటర్నల్ వార్'కు సంబంధించిన కీలక అప్‌డేట్‌ను ప్రభాస్ తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేస్తూ అభిమానుల్లో భారీ ఆసక్తిని పెంచారు. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. యానిమేషన్ రూపంలో ప్రభాస్ యోధుడి అవతారంలో కనిపించడం అభిమానులకు గూస్‌బంప్స్ కలిగిస్తోంది. 'బాహుబలి' ప్రపంచాన్ని మరోసారి ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్న ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మక యానిమేషన్ ఉత్సవాల్లో ఒకటిగా గుర్తింపు పొందిన ఫ్రాన్స్‌లోని 'అన్నెసీ ఇంటర్నేషనల్ యానిమేషన్ ఫిల్మ్ ఫెస్టివల్ 2026'లో 'బాహుబలి: ది ఎటర్నల్ వార్' ఎంపిక కావడం భారతీయ సినీ పరిశ్రమకు గర్వకారణంగా మారింది. ఈ ఫెస్టివల్‌లో నిర్వహించే 'వర్క్ ఇన్ ప్రోగ్రెస్' సెషన్‌లో ఈ ప్రాజెక్ట్‌ను ప్రదర్శించనున్నారు. ప్రపంచ వ్యాప్తంగా యానిమేషన్ రంగానికి చెందిన ప్రముఖులు, స్టూడియోలు, నిర్మాతలు, దర్శకుల సమక్షంలో ఈ ప్రాజెక్ట్ ప్రదర్శించబడనుండటం విశేషం. ప్రభాస్ ఈ విషయాన్ని సోషల్ మీడియాలో పంచుకుంటూ తన ఆనందాన్ని అభిమానులతో పంచుకున్నారు. ఆయన చేసిన పోస్ట్ కొద్ది నిమిషాల్లోనే లక్షలాది లైక్స్, వేలాది కామెంట్లను సొంతం చేసుకుంది.

# పవన్‌తో దర్శకుడు మెహర్ రమేశ్ భేటీ

## కూతరు పెళ్లికి రావాలంటూ ఆహ్వానం

దర్శకుడు మెహర్ రమేశ్.. ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కలిశారు. త్వరలో జరగనున్న తన కుమార్తె వివాహానికి హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ ఫొటోలను ఎక్స్ వేదికగా పంచుకున్న దర్శకుడు.. ఎన్నేళ్లయినా పవన్‌తో తన బంధం శాశ్వతమని పేర్కొన్నారు. కొన్నేళ్ల క్రితం విజయవాడలో జరిగిన నా పెళ్లికి పవన్ వచ్చి నన్ను ఆశీర్వదించారు. ఈరోజు నేను విజయవాడ వచ్చి నా కుమార్తె పెళ్లికి పవన్‌ను ఆహ్వానించాను. ఇది నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. కాలం మారుతుంది.. తరాలు మారతాయి.. కానీ మా సోదర బంధం శాశ్వతం' అంటూ పంచుకున్న ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.



Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434